# Bhimalapuram.co.in
# ఆంగ్లలిపితో తెలుగు లో వ్రాయుట

## 1 ఇతర రూపములు

ఆంగ్లము తెలుగు

## 2 ఆంగ్లలిపితో తెలుగు లో వ్రాయుట

ఆంగ్లమున ఉపయోగింపబడు వనరులు చాల వరకు తెలుగు భాషకు/భాషలో ఉపయోగింప వచ్చును. తెలుగు భాషకై ప్రత్యేకముగ తయారు చేయబడిన వనరులు కూడ లభించుచున్నవి. క్వెర్టి కీబోర్డ్ అను సామాన్య పరికరముతో గద్య, హెచ్‌టీఎంఎల్ -ఎక్స్‌హెచ్‌టీఎంఎల్, పీడీఎఫ్ రూపమున వ్యాసములు పత్రములు మూడు వేరువేరైన పద్ధతులతో X,Y,Z] సృష్టింప వచ్చును.

## 3 *X*.తెలుగుకై పరికరములు అమర్చకుండ *Without installing packages for Telugu*

wwwDOTlekhiniDOTorg వారు రూపొందించిన లేఖిని, wwwDOTswechaDOTorg వారి స్వేచ్ఛ, శ్రీ విజయ్ లక్ష్మినారాయణన్ మరియు ఇతరులు సృష్టించిన ఐఎల్‌సీ లేక టెక్స్‌లైవ్, పేళ్‌లతో తెలుగున వ్యాసములు సృష్టింప వచ్చును.

ఈ పరికరములన్నియు GNU GPL version2|/అటువంటి ఉదార భావముగల ఇతర విధానముల(*licenses*) ననుసరించి దిగుమతికి/పంపిణికి/ వాడకమునకు ఇవ్వబడు చున్నవి.

మీ వ్యవస్థ (operating system) లో తెలుగులో రచనలు/కార్యక్రమములు చేసుకొనదలచిన- తెలుగు ఖతులను[fonts] అమర్చుకొనవలెను. ఉచితముగ దిగుమతికి లభించు తెలుగు ఖతుల వివరములు, రూపముల వివరములు ఈ వ్యాసమున ఇవ్వ బడినవి.

## 4 *A*.1.లేఖిని తో గద్య వ్యాసములు సృష్టించుట:

ఈ ప్రక్రియకు అవసరమైన హెచ్‌టీఎంఎల్ పత్రమును ఇక్కడనుండితెరిచి, కావలసిన విషయములను మొదటి పెట్టెలో ఆంగ్ల కీబోర్డ్‌తో ఆర్‌టీఎస్ పద్ధతి నవలంభించి వ్రాయ(*type*) వలెను. దీని ప్రతి బింబముగ, సమానమైన తెలుగు అక్షరములు రెండవ పెట్టెలో వచ్చును. ఈ తెలుగు గద్యమును - కావలసిన స్థలమున అతికించి ఒక పెరుతో బదిలపరచుకొనవలెను. ఈ సదుపాయము శాశ్వతముగ కావలెననిన ఈ సంపుటమును దిగుమతి చేసుకొని, మీ వ్యవస్థ (operating system)లో అమర్చుకొన గలరు.

## 5 2. స్వేచ్ఛ వారి పరికరముతో గద్య వ్యాసము సృష్టించుట:

దీనికి అవసరమైన హెచ్‌టీఎంఎల్ పత్రమును ఇక్కడనుండి తెరవలెను. మీకు కావలసిన విషములను ఆంగ్ల కీబోర్డ్‌తో ఆర్‌టీఎస్ విధానమునననుసరించి కనపడు పెట్టెలో వ్రాయ(*type*) వలెను. సూచిక లోని సామాన్యగతి (default option) ఆంగ్ల భాష అక్షరములను, అంతర్జాతీయ సంఖ్యలను ముద్రించును. కనుక తెలుగు ఆర్‌టీఎస్‌గ మార్చుకొన వలెను. ఇతర మార్పిడి పద్ధతులు కొన్ని యున్నవి . మా అభిప్రాయమున అవి ఆర్‌టీఎస్ కంటే కష్టమైనవి. కనుక వాటి గురించి ప్రస్థావించుట లేదు. ముద్రింప పడిన వ్యాసమును కావసిన స్థలమున అతికించుకొని తగిన పెరుతో బదిల పరచుకొన గలరు. ఈ సదుపాయము శాశ్వతముగ కావలసినచో ఈ పత్రమునుదిగిమతి చేసికొని, మీ వ్యవస్థ (operating system)లో అమర్చుకొన గలరు.

## 6 3.ఐఎల్‌సీతో తెలుగు వ్యాసము సృష్టించుట:

ఐఎల్‌సీని ఇక్కడనుండి తెరవవలెను. కనిపించు భాషలలో తెలుగును ఎన్నుకొన వలెను. ఆంగ్ల కీబోర్డ్‌తోఆర్‌టీఎస్ పద్ధతి ననుసరించి వ్రాసిన (*type*)చో, ఆంగ్ల రూపము ఎడమ పెట్టెలోను తెలుగు రూపము కుడి వైపున్న పెట్టెలోను కనిపించును. ఈ తెలుగు వ్యాసమును కావలసిన స్థలమున నకలు చేసికొని తగిన పెరుతో బదిలపర్చుకొన గలరు. ఈ సదుపాయము శాశ్వతముగ లేక సంస్కృత తెలుగు భాషలేకాకుండ ఇతర భారతీయ భాషలకును కావలసినచో, ఈ పరికరమును ఇక్కడనుండి దిగుమతి చేసికొని అమర్చుకొన గలరు.

## 7 4. యునీకోడ్-ఇండిక్ పేళ్‌తో తెలుగు వ్యాసము సృష్టించుట:

పేళ్ వనరులు మీ వ్యవస్థ (Operating system) లో వున్నవా యని -$ "perl -v" అదేశమిచ్చి తెలుసుకొన వలెను. పేళ్‌లేదంటే - wwwDOTcpanDOTorg నుండి, దిగుమతి చేసి, వారి సూచనలననుస్రించి అమర్చుకొనగలరు. తరువాత ఇక్కడ ఇవ్వబడిన సూచనలననుసరించి, ఈ పరికరము(Unicode-Indic perl ట్రాన్స్‌లిటెరాటర్)ను అమర్చుకొన వలెను. తరువాత ఇక్కడ ఇవ్వబడిన సూచనలననుసరించితెలుగులో వ్యాసము(text file) తయారు చేసు కొన గలరు.

ఈ పేర్ళ్ package లోని example.pl అను సూత్రము తెలుగు వ్యాసమును ఆంగ్ల లిపిలో మార్చగలదు. వివరములు క్రింద తెలుగునుండి ఆంగ్లలిపికి మార్పిడి విధానములో సూచింపబడినవి.

## 8 *B.* హెచ్‌టీఎంఎల్ -ఎక్స్‌హెచ్‌టీఎంఎల్ రూపమున సంపుటములు సృష్టించుట:

పైన సూచించినట్టుగ - లేఖిని, స్వేచ్ఛ, ఐఎల్‌సీ , యునీకోడ్-ఇండిక్ పేళ్ పద్ధతులలో - ఒక పద్ధతి ననుసరించి గద్యము (*text*) సృష్టించు కొన వలెను. జిఎడిటర్/విను తెరిచి, సృష్టించిన తెలుగు వ్యాసమును అతికింప వలెను. హెచ్‌టీఎంఎల్ -ఎక్స్‌హెచ్‌టీఎంఎల్ చిహ్నములు అవసరమైనట్టుగ , ఈ సంపుటమును తగిన పేరుతో- (పేరు అంతమున ".హెచ్‌టీఎంఎల్" అను చిహ్నముతో) బదిల పరచవలెను. హెచ్‌టీఎంఎల్ -ఎక్స్‌హెచ్‌టీఎంఎల్ తయారికి ఈ గ్రంధమును, ఈ గ్రంధమును చదవ గలరు. మీరు అమర్చు చిహ్నములన్ని యు ఆంగ్లమున *capital*కాని అక్షరములతోలతో అమర్చ వలెను.

## 9 *C.* టెక్స్‌లైవ్ తో పీడీఎఫ్ రూపమున సంపుటములు/గ్రంధములు తయారు చేయుట:

టెక్స్‌లైవ్ పరికరమును `wwwDOTctanDOTorg` నుండి దిగుమతి చేసుకొని, అమర్చుకొనవలెను. ఈ వ్యాసములోని సూచనల ననుసరించి పీడీఎఫ్ రూపమున వ్యాసము/గ్రంధము సృష్టించుకొన గలరు.

## 10 *D.*తెలుగు లో వున్న వ్యాసమును ఆంగ్ల లిపిలో (- *system*లో తెలుగు లిపి/ఖతులు లేక పోయిన) - మార్చుకొనుట.

*a.* ఈ పరికరమును తెరిచి, చూడ వలసిన/చదవ వలసిన వ్యాసమును మొదటి పెట్టెలో అతికించి "↓" అను చిహ్నమును నొక్కినచో రెండవ పెట్టెలో ఆంగ్ల లిపిలో ఆర్‌టీఎస్ పద్ధతిలో కనిపించును. ఈ సదుపాయము శాశ్వతముగ కావసినచో, ఈ సంపుటమును దిగిమతి చేసికొని, మీ వ్యవస్థ (`operating system`)లో అమర్చుకొన వలెను.

*b.* యునీకోడ్ ఇండిక్ అమర్చినపుడు - `example.pl` అను సూత్రము గల *demo* అను ఒక ఉపభాగము సృష్టింపబడును.

తెలుగులో వ్యాసము సృష్టించుకొన గలరు. లేదు కావలసిన తెలుగు వ్యాసము ఉపయోగమునకు సిద్ధము చేసుకొనవలెను. వ్యాసము ప్రారంభమున/అంతమున "∧" అను చిహ్నము అవసరము లేదు.

"`perl example.pl` (మీ వ్యాసము పేరు) `Telugu Phonetic`" అను ఆదేశము జారి చేయ వలెను. ఫలితము "*t.*"(మీవ్యాసము పేరు) అను పత్రముగ వెలువడును.

ఈ పత్రమున జీఎడితర్/వీ వంటి పరికరములతో సవరించి, ఉపయోగింప గలరు. బహుశ దీర్ఘమైన అచ్చులు `"aa"`, `"ii"` అని, వత్తులు `"~k"`, `"kh"`, `"ph"` అని మార్చైరావచ్చును.

ఈ ప్రయోగము యొక్క ఉపయోగము:

1.విదేశమున/ఇతర రాష్ట్రములలో పెరిగి/విద్య అభ్యసించుటచే - లేక ఇతర కారణములచే తెలుగు వ్రాయలేని/చదవలేని వారు తెలుగు లోని ఉత్తరములు/పత్రములను చదవ గలరు.

2.వ్యవస్థలో తెలుగు అమర్చుకోలేనప్పుడు - ఈ పరికరముతో తెలుగులోని పత్రములను చదవ గలరు. ఈ రంగమున లేఖిని, స్వెచ్ఛ, సీపాన్, సీటాన్ వంటి సంస్థల శ్రేష్టమైన కృషికి మా కృతజ్ఞతలు సమర్పించుచున్నాము.

= = =

*Y.*అదనముగ తెలుగుకై పరికరములు అమర్చుకొనుట`Installing packages forquad Telugu`]

పూర్తి వివరములకు ఈ దస్త్రము చూడగలరు.

= = =

Z. తాత్కాలికముగ/ఆకస్మికముగ - ప్రత్యేక రంగమున వ్యవహరించుట[లైవ్‌సీడీ/*GuestSession*]
వివరములకు ఈ దస్త్రము చూడగలరు.

= = =

గణాంకములు(*databases*):

ప్రతి లైనక్స్‌తో వచ్చు మైఎస్‌క్యూఎల్‌తో గణాంకములు - ఆంగ్లములో సృష్టించినంత సులువుగ - తెలుగులోను సృష్టింపగలము/వాడగలము. మా అనుభవములు/అభిప్రాయములు ఇక్కడ వివరింపబడినవి. ఉచితముగ దొరకు మరొక సాధనము - - మైఎస్‌క్యూఎల్ వంటిది విశిష్టమైనది- మరియాడీబి. Oracleవారి స్వాదీనమున్న మైఎస్‌క్యూఎల్ నకు సమానమైనది. మేము మరియాడీబిని ఇంతవరకు వాడలేదు.

ప్రవేశము ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

పరిచయము ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

స్తోత్రములు ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

కీర్తనలు ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

మరిచినవంటలు ఆంగ్లముతెలుగు తెలుగులిపిలేదు

దొరకని పుస్తకములు ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

సామెతలు ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

జానపదకళలు ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

క్షేత్రములు ఆంగ్లము తెలుగు తెలుగు లిపి లేదు

ఉచిత స్వేచ్ఛ పరికరములు ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు

శ్రవణానందము ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు